RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 146 పేజీలు - 08 గురువారం 23 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## దావోస్, గ్లోబల్ సమ్మిట్
# పెట్టుబడులపై ఆరా

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు
- ప్రముఖ కంపెనీలకు తొలి వెడతలో భూములు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 22:** ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.వివిధ రంగాలలో మిగతా2లో...

## ప్రధాని మోడీపై
# అనుచిత వ్యాఖ్యలు

- వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, మిగతా2లో...

# కాళేశ్వరం కథ ముగియలేదు

● సిబిఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు ● బిఆర్ఎస్ నేతల సంబరాలు ఎందుకో..? ● మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 22:** కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు మిగతా2లో...



## నేడు రెండు రాష్ట్రాల్లో
# పోలింగ్

234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు

పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మిగతా2లో...

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు
# చెంపపెట్టు




పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక

రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి

హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 22:** కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం మిగతా2లో...

## కేసీఆర్, హరీశ్‌రావులకు
# ఊరట



ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు


సీబీఐ దర్యాప్తు కూడా చేయొద్దు

కాళేశ్వరంపై హైకోర్టు కీలక తీర్పు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 22:** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని తేల్చి చెప్పింది. అలాగే ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలను కలిపి ఉమ్మడిగా తీర్పు వెలువరించింది. పిటిషనర్లపై కమిషన్ నివేదిక ఆధారంగా మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో
# అకాల వర్ష బీభత్సం

- ములుగు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 22:** తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు , వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురు గాలులతో మిగతా2లో...

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

- దాదాపు వేయికోట్ల విలు వుంటుందని ఇసి వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:** ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ దేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మిగతా2లో...




## ఆరుగురు ఐపిఎస్‌లకు
# డిజి హోదా

**తొలి అక్షరం/హైదరాబాద్,22:** తెలంగాణలో పని చేస్తున్న ఆరుగురు సీనియర్ ఐపీ ఎస్ అధికారులకు డీజీ హోదా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 1995 ఐపీ ఎస్ బ్యాచ్‌కు చెందిన మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు,1996 బ్యాచ్‌కు చెందిన చారుసిన్హా, అనిల్‌కుమార్, సజ్జనార్‌కు డైరెక్టర్ జనరల్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా
# పరిగణించొద్దు

సుప్రీంను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

ఎన్నికల చట్టాల ప్రకారం విచారించాలని విన్నపం

తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఈ కేసును క్రిమినల్ కేసుగా పరిగణించవద్దని ప్రధాన నిందితుడైన సీఎం రేవంత్‌రెడ్డి తరపు న్యాయవాదులు మంగళవారం సుప్రీంకోర్టును కోరారు. ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల కింద విచారించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రేవంత్‌రెడ్డి పిటిషన్‌తోపాటు ఇదే కేసులో తన పేరును తొలగించాలని కోరుతూ మరో నిందితుడు సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై రెండు వారాల తర్వాత విచారణ మిగతా2లో...

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

డిపోలకే పరిమితం అయిన బస్సులు

డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన

నగరంలో అద్దె బస్సులను ఫ్రగీ తిప్పిన ప్రభుత్వం

చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ

కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు

నగరంలో మెట్రో సర్వీసులను పొడగించిన సర్కార్

కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నాట్లు ఎండి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,22:** చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా మిగతా2లో...

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము ముందు నుంచి చెబుతుంది ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక గట్టి 'చెంపపెట్టు' అని కేటీఆర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని కేటీఆర్ పేర్కొన్నారు. రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని సూచించారు. రాజకీయ క్రీడ కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేటీఆర్ హితవు పలికారు. గోదావరి జలాలను పక్కరాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారుకు రైతుల చేతిలోవాతలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

# నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీన టుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నా యి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ దర్యాప్తుతో పాటు ఇతర చర్యలేవీ తీసుకోరాదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చట్టబద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదని తేల్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే...పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషిలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది జులై 31న ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు చేయరాదని హైకోర్టు గతేడాది సెప్టెంబర్ 2న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బుధవారం వెలువడిన తీర్పు ప్రకారం మధ్యంతర ఉత్తర్వులు తుది ఉత్తర్వుల య్యాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గురైందని చెప్పి ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్‌తో విచారణకు ఆదేశించడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజనిర్ధారణ మాత్రమే చేయాలనీ, ఎవరు తప్పు చేశారో చెబుతూ వాళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ధోరణిలో నివేదిక ఇవ్వడాన్ని ఆక్షేపించింది. కమిషన్ విచారణ సమయంలో సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని, ఆధారాలను పరిశీలించాక ఎవరిపైన అయినా అభియోగాలు ఉన్నాయని భావిస్తే.. సదరు సాక్షికి ఆ వివరాలు, అభియోగాలు తెలియజేసి వివరణ తీసుకోవాలన్న కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) సెక్షన్ల నిబంధనలను అమలు చేయలేదని తప్పుపట్టింది. కమిషన్ ఈ ఏడాది జులై 31న ఇచ్చిన రిపోర్టుతో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తున్నామని ప్రభుత్వం చెబుతూనే రిపోర్టులోని అంశాలను సీబీఐ దర్యాప్తు కోరుతూ వెలువరించిన నోటిఫికేషన్‌లో ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. బెంచ్‌పై చీఫ్ జస్టిస్ మూడు వ్యాఖ్యల తీర్పు సారాంశాన్ని వెలువరించారు. పిటిషన్లను పాక్షికంగా అనుమతిస్తున్నట్టు ప్రకటించారు.

**కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదు సీబీఐ విచారణకు కోర్టు తీర్పు అడ్డంకి కాదు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి** కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కొట్టేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. కానీ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించింది. జ్యుడీషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. బుధవారం వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు" అని ఉత్తమ్ పేర్కొన్నారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.



# కాళేశ్వరం కథ ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

# 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుపనున్నట్టు జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ప్రకటించింది. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఇదేవిధమైన మరో కేసుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉన్నదని, ఆ తీర్పు వచ్చాక అందులోని వివరాలను పరిశీలించి 'ఓటుకు నోటు' కేసును విచారిస్తామని తెలిపింది.

# తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరునాగారం - కమలాపూర్ మార్గంలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికి వచ్చే దశలో ఉన్న మిర్చి, వరి పంటలు వడగళ్ల వానకు దెబ్బతినడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నంద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలివాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూచించారు. పంట నష్టపోయిన రైతులు తమ వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలిపాలని, ప్రభుత్వం నుంచి అందే సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పు తోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియో గిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు. కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

# నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును వేగంగా ఢీకొన్న కారు: ముగ్గురు దుర్మరణం




**తొలి అక్షరం/నల్గొండ,ఏప్రిల్ 22:** నల్లగొండజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు.. బైకును ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. శాకాజిపురానికి చెందిన బాల్‌రెడ్డి, అలివేలు, పాల్వాయి గ్రామానికి చెందిన మంజుల, వెంకటమ్మ నల్గొండలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. వద్దిరెడ్డిగూడెం సమీపంలో అతి వేగం కారణంగా కారు ప్రమాదానికి గురైంది. ఓ బైకును ఢీకొట్టి కారు అదుపుతప్పింది. ఆ వెంటనే ఓ చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న కనగల్‌కు చెందిన మధుబాబు, ధనుంజయ అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఉన్న బాల్‌రెడ్డి కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానికులు ప్రమాదం గురించిన సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణ

**గంజాయి సమాచారం ఇస్తే రూ. 5వేల బహుమతి**

**మడిపెల్లిలో 'అరైవ్ అలైవ్ - మన ఊరు మన బాధ్యత' కార్యక్రమం**

**15 సీసీ కెమెరాలను ప్రారంభించిన మహబూబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్**

**200 మందితో భారీ బైక్ ర్యాలీ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 22:** రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా మడిపెల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ మన ఊరు మన బాధ్యత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.కార్యక్రమం ప్రారంభంలో ఎస్పీ స్వయంగా హెల్మెట్ ధరించి,సుమారు 200 మంది గ్రామస్థులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని,హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చాటిచెప్పారు.గ్రామ భద్రతను పెంపొందించేందుకు మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం మరియు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరాల నివారణలో మూడవ కన్నులా పనిచేస్తాయని, సహకరించిన దాతలను అభినందించారు.గ్రామాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరాను అరికట్టేందుకు మహబూబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఒక కీలక ప్రకటన చేశారు.గంజాయి రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఇచ్చిన వారికి ₹5,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు.సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. చివరగా, మడిపెల్లిని మత్తు రహిత, సురక్షిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు యువత, గ్రామస్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్,సీఐ గణేష్,ఎస్సై జి ఉపేందర్,లీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో సోమారంలో కొనుగోలు కేంద్రం మంజూరు

**● కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 22:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషితో సోమారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు అయిందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.సోమారం, యువస్తాన్ పురం రైతులు అడిగిన వెంటనే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తులు తాము మంజూరు చేయించినట్లు ప్రచారం చేస్తున్నారని, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి తో మాట్లాడి మంజూరి చేయించినట్లు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో కొనుగోలు కేంద్రం మంజూరి అయిందన్నారు. పార్టీ లైన్ తప్పి మాట్లాడితే చర్యలు తప్పదన్నారు.ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.

# జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**తొలి అక్షరం /మేడిపల్లి/ ఏప్రిల్ 22:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం మేడిపల్లి మండలం పీర్జాదిగూడ ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశీలకులుగా పాల్గొన్న తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అజీజ్ పర్యవేక్షణలో జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా రమేశ్ గౌడ్, అధ్యక్షుడిగా అలీ, ప్రధాన కార్యదర్శిగా రాము, కోశాధికారిగా రవీన తదితరులను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు కార్యవర్గ సభ్యులతో కలిసి మొత్తం 23 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ జూడో అసోసియేషన్ నియమ నిబంధనల ప్రకారం ఈ నూతన కార్యవర్గం నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు. కైలాష్ యాదవ్ తెలిపారు. జిల్లాలో జూడో రంగాన్ని మరింత అభివృద్ధి పరిచి ఈ క్రీడలో రాణిస్తున్న యువకులకు ఉత్తమ శిక్షణ అందేలా చూసి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని నూతన కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు సంతోష్ కుమార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**● తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 22:** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెలికట్ట,చర్లపాలెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయా గ్రామాల సర్పంచ్ లు ధర్మారపు మహేందర్,బందు శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చర్లపాలెంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పెద్ద మంగ్య తండా, భోజ్య తండా సర్పంచ్లు జాటోత్ రాంలాల్, మాలోత్ మౌనిక సంతోష్, నాయకులు జాటోత్ రవి నాయక్, నరేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి,దీకొండ శ్రీనివాస్, నాగిరెడ్డి, చిట్టిమల్ల మహేష్,దర్గయ్య, మల్లయ్య, ధర్మారపు శీను, యాకన్న, ప్రకాష్ సుధాకర్ రెడ్డి,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**తొలి అక్షరం /మేడిపల్లి/ ఏప్రిల్ 22:** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు తమ డిమాండ్లను అంగీకరించాలని చెంగిచెర్ల డిపో జేఏసి కమిటీ చైర్మన్ కే.బి.నర్సింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు విఫలమైన నేపథ్యంలో బుధవారం సమ్మెకు దిగిన కార్మికులు చెంగిచెర్ల చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆర్టీసీని ప్రభుత్వ రంగంలో విలీనం చేసి ట్రెజరీ ద్వారా శాలరీలు అందజేస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తమ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అడిషనల్ చైర్మన్, సత్తయ్య కన్వీనర్, బి.రమేష్ కోశాధికారి, సుల్తాన్పాషా వైస్ చైర్మన్ రాజు రెడ్డి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ వరంగల్‌కు ఆలిండియా రెండవ ర్యాంక్





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జే ఈ ఈ మెయిన్ 2026 ఫలితాల్లో వరంగల్ రెజోనెన్స్ ఆలిండియా రెండవ ర్యాంక్ సాధించింది.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ టి ఎ యొక్క జే ఈ ఈ మెయిన్ 2026 ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అఖిల భారత ర్యాంకుల్లో (ఎ ఐ ఆర్) విశేష విజయాలను సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్ లో రెజోనెన్స్ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి తమ విద్యార్థులు సాధించిన అగ్ర ర్యాంకుల పట్ల ఆనందం వ్యక్తపరిచారు.ఎ ఐ ఆర్ - 2 నాణాల నాగ చైతన్య( 260310339623) పి డబ్ల్యూ డి జనరల్ విభాగంలో ఎ ఐ ఆర్ 2,పి డబ్ల్యూ డి ఓ బి సి విభాగంలో ఎ ఐ ఆర్ 1, ఎ ఐ ఆర్ - 228 సి హెచ్ సాయి వర్షిత్( 260310128622)ఎ ఐ ఆర్ -410 బిల్లా సాయినాథ్ రెడ్డి (260310934739) ఎ ఐ ఆర్ -508 ఎ.రీతిక(260310041885)ఎ ఐ ఆర్ -777 పి. కార్తికేయ(260310124476)ఎ ఐ ఆర్ -1012 ఎం.సాయి కౌశిక్(260310386378)ఎ ఐ ఆర్ - 1278 ఎం డి. అష్ హర్ ఇక్బాల్(260310405614)ఎ ఐ ఆర్ -2572 ఆర్. జయంత్ (260310262227)ఎ ఐ ఆర్ - 3239 జి.వర్ధిని(260310129007)ఎ ఐ ఆర్ - 3635 ఎస్.ఆకర్ష్ (260310009384) ఎ ఐ ఆర్ - 5058 జే. హర్షిత్(260310757255) ఎ ఐ ఆర్ -5635 వై. సాత్విక (260310124456)ఈ అద్భుత ర్యాంకులతో పాటు,రెజోనెన్స్ వరంగల్ కు చెందిన మరో 13 మంది విద్యార్థులు 99+ పర్సెంటైల్ సాధించి,దేశంలోని ప్రతిష్టాత్మక ఎన్ ఐ టి లలో సీట్లు పొందే అర్హతను సంపాదించారు.ఈ విజయాలు విద్యార్థుల కృషి,తల్లిదండ్రుల ప్రోత్సాహం,రెజోనెన్స్ వరంగల్ ఫ్యాకల్టీ బృందం యొక్క నిబద్ధతకు నిదర్శనం.సుదీర్ఘ అనుభవం,సిస్టమాటిక్ అకడమిక్ ప్లానింగ్,వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను అగ్రస్థాయికి చేర్చడం మా లక్ష్యం అని లెక్కల రాజిరెడ్డి అన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,ఫ్యాకల్టీ సభ్యులకు రెజోనెన్స్ వరంగల్ యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది.భవిష్యత్తులో కూడా ఇంతకుమించి అద్భుత ఫలితాలను సాధించేందుకు కట్టుబడి ఉన్నామని ఛైర్మన్ ధీమా వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి,డైరెక్టర్స్,లెక్కల మహేందర్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి. సి ఎ ఓ లెక్కల రమ్యారాజిరెడ్డి.అకాడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు,అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మానవత్వం చాటుకున్న గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం కునూరు. సాయికుమార్ గౌడ్ సర్పంచ్ బోగారం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం కాటశీ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ భోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి (పది వేల రూపాయలు) సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ 5,000 వేల రూపాయలు బోగారం సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి బైకానీ ఉమా మహేష్ వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి, రేపాక పారిజాతయాదయ్యమందడి విధ్యాసాగర్ రెడ్డి, కాటపల్లి యాదయ్య మాజీ సర్పంచ్,మంటి లింగస్వామి,కంబాలపల్లి శ్రీశైలం,గోళ్లేపల్లి యాదయ్య,గర్ధాస్ వెంకటేష్, కాటపల్లి మహేష్,గర్ధాస్ శ్రీకాంత్ కునూరు మహేష్ మేడి కృష్ణ ఎండి వాజిద్ కొప్పుల శంకర్ మెట్టు సైదులు గర్ధాస్ సాయి, మేకల నరేష్ నీరుడు నరేష్, మంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 22:** ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని గుండెపుడి గ్రామ సర్పంచ్ లకావత్ రవి నాయక్ అన్నారు బుధవారం గుండెపూడి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు మండల అధికారుల మరియు గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగు ఏర్పాట్లు చేయాలన్నారు రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా దళారులను నమ్మి అతి తక్కువ రేట్ కి మీ వడ్లను అమ్మకుండా మంచి రేటుకి ఐకెపి సెంటర్లో అమ్ముకోండి అన్నారు అదేవిధంగా ఐకెపి సెంటర్ను నడిపిస్తున్నటువంటి సిబ్బందిని కూడా ఎప్పటికప్పుడు రైతుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మ్యాచర్ రాగానే కాంటాలు తొందరగా పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు గ్రామ సర్పంచ్ లకావత్ రవి ఉపసర్పంచ్ ఉప్పిరెడ్డి మాజీ ఎంపిటిసి పులుసు రజితచిరంజీవి వార్డు మెంబర్లు వెంకన్న అశోక్ లింగన్న గ్రామ ప్రజలు రవి వెంకటరమణ ఉపేందర్ బద్రు నరేష్ మంజుల తదితరులు పాల్గొన్నారు

# జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న కూనూరు .సాయికుమార్ గౌడ్ సర్పంచ్ బోగారం

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22:** రామన్నపేట మండలంబోగారం ప్రభుత్వ ప్రాథమికోన్నతపాఠశాల వార్షికోత్సవ వేడుకలో పాల్గొని జ్యోతి లిప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంభించిన బోగారం గ్రామసర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ జిల్లావిద్యాశాఖ అధికారి సత్యనారాయణ ముందస్తు బడిబాటలో భాగంగా బోగారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరినారు. ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు . అనంతరంవార్షికోత్సవ వేడుకలకు విశిష్ట అతిథులు బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ పాల్గొని విద్యార్థులతో కలిసి తన యొక్క చిన్ననాటి జీవితాన్ని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ బోగారం ఉప సర్పంచ్ బై కానీ ఉమా -మహేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు మెంబర్లు గోగు ప్రమీల రమేష్ యాదవ్ నేరటి మానస సురేష్ యాదవ్ వనం అండాలు - యాదగిరి మేడి ఆంజనేయులు







కడారి పావని పాపయ్య అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పబ్బు జ్యోతి గ్రామపంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి రామన్నపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే శేఖర్ బోగారం పాఠశాల హెడ్మాస్టర్ ముస్కు వెంకట్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వై శ్రీలత కే శేఖర్ కే సదానందం భార్గవి శిరీష పాఠశాల అటెండర్ భువనగిరి మంగమ్మ రమేష్ పాఠశాల మధ్యాహ్న భోజన సేవకురాలు కూనూరు శంకరమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నలు యువకులు పాల్గొన్నారు.

# ఐదు వేల ఆర్థిక సహాయం అందించిన చిన్నపాక పద్మావతి శ్రీనివాస్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22:** రామన్నపేట మండలం ఇంద్రపాల నగరానికి చెందిన మల్లం కాటం అకాల మరణం చెందడం తో అంతిమయాత్ర లో పాల్గొని 5000/- రూపాయలు ఆర్థికసహాయం అందచేసినచిన్నపాక పద్మావతి శ్రీనివాస్ ఈకార్యక్రమంలో సర్పంచ్గర్ధాస్ విక్రమ్ఉపసర్పంచ్ నల్లజయసుధ స్వామి, రాస వెంకటేష్,నక్క వెంకటేష్,మల్లం కృష్ణమూర్తి, మల్లం వెంకటేష్,కంటేశ్వర్ రమేష్, కాటపల్లి మధు,గర్ధాస్ సాయి, గర్ధాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి అన్నారు.ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి అన్నారు.పెరుగుతున్న వాతావరణ నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ప్రతి పనిలో పర్యావరణ స్పృహ కలిగి ఉండాలన్నారు మదర్ ఎర్త్ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు మొక్కలు





నాటడం చేపట్టాలని పిలుపునిచ్చారు అలాగే ఏక వినియోగ ప్లాస్టిక్ ను నివారించడం గుడ్డ సంచులు వినియోగాన్ని ప్రోత్సహించడం సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం పర్యావరణ రహిత కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం అంటే చర్యలు తీసుకోవాలని సూచించారు పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ ర్యాలీలు ఉదయ నడకలు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ప్రపంచ ధరిత్రీ (భూమి) దినోత్సవం సందర్భంగా హసన్‌పర్తిలోని సుజాత విద్యా నికేతన్ పాఠశాల ఒక పావు నెమలిని దత్తత తీసుకుని, జూ పార్క్ ఖాతాకు రూ.3500/- చెల్లించింది.ప్రకృతిని కాపాడుకోవాలనే సంకల్పంతో ఈ ప్లాంటేషన్ డ్రైవ్‌లో ఒ డబ్ల్యూ ఎల్ ఎస్, ఎన్ జీ ఓ, యూ ఎఫ్ ఈ పి ఎన్ జీ ఓ, పబ్లిక్ గార్డెన్ సైకిల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22:** రామన్నపేట మండలంకొమ్మాయిగూడెం గ్రామంలో పోషణ పక్షోత్సవాలను అంగన్వాడీ టీచర్ సత్యవతి నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి . వార్డు సభ్యులు మారయ్య అంగన్వాడి సూపర్వైజర్ హేమలత ఆరోగ్య కేంద్రం నుండి గోపాల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ పట్ల అంగన్వాడీ టీచర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. అంగన్వాడి కావాల్సిన మౌలిక వసతులు . బాలబాలికలకు ఆట వస్తువులను సమకూర్చుతానని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ పెంపు , ఫ్యాన్లను ఏర్పాటు చేయడం, క్లాస్ రూమ్లకు రంగులు వేయించడం చేస్తానని తెలిపారు. పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ ఉపాధ్యాయులు ఆనంద్, వెంకటేశ్వర్లు, ఉదయ, అంగన్వాడీ టీచర్ల తదితరులు పాల్గొనడం జరిగింది.

# వయోవృద్ధులు సామాజిక సేవలో ముందుండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. హనుమకొండ జడ్పీ హాల్ ప్రాంగణంలో ఉన్న వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,హనుమకొండ ఆధ్వర్యంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ (టెస్కాన్),హైదరాబాద్ సౌజన్యంతో రాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ,వయోవృద్ధులు డే కేర్ సెంటర్లలో అందుబాటులో ఉన్న పుస్తక పఠనం,ఫిజియోథెరపీ, వినోద కార్యక్రమాల వంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. తమ జీవిత అనుభవాలను,వివిధ రంగాల్లోని జ్ఞానాన్ని సమాజానికి పంచాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేసవికాలంలో వయోవృద్ధుల ఆరోగ్య రక్షణకు రాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో కలిసి కూర్చొని మాట్లాడుకునే అవకాశం ఉందని,చెస్,క్యారమ్ వంటి ఆటలు, ఫిజియోథెరపీ







సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ దరఖాస్తులు స్వీకరించి,వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ డే కేర్ సెంటర్‌లోని సేవలను పరిశీలించగా,నిర్వాహకులు వివరాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ,వయోవృద్ధులకు చట్టపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.వయోవృద్ధుల సంక్షేమానికి ట్రిబ్యునల్ వ్యవస్థ అందుబాటులో ఉందని చెప్పారు.ట్రిబ్యునల్ సభ్యురాలు అనితా రెడ్డి మాట్లాడుతూ,తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007" ద్వారా వయోవృద్ధులకు అనేక హక్కులు,అవకాశాలు లభిస్తున్నాయని,రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉన్న ట్రిబ్యునల్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు దామెర నర్సయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం వరంగల్ అధ్యక్షులు,కార్యదర్శులు అన్నూరి చంద్ర మౌళి,దేవాచారి,బన్నూ ఆరోగ్యదా సేవా సొసైటీ కార్యదర్శి కిరణ్మయి,సి.డబ్ల్యూ.సి సభ్యులు కజాంపురం దామోదర్,అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్,కోన్ రెడ్డి మల్లారెడ్డి,సిరాజుద్దీన్, నీతా,శ్రీధర్,హసన్‌పర్తి,కాకతీయ యూనివర్సిటీ ప్రాంత సీనియర్ సిటిజన్స్ సంస్థల ప్రతినిధులు,వివిధ సంస్థల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# వివో మహిళా సంఘ భవన నిర్మాణానికీ స్థలం సేకరణ చేసిన బంజర్ పల్లి గ్రామ సర్పంచ్ ,పాలకవర్గం, మహిళా సంఘ వివోలు





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామంలో మహిళలకు ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం పెద్ద పీట నెక్కొండ మండలం బంజరుపల్లికీ సంబందించిన మహిళా వివో లు వెలుగు లక్ష్మి,చందమామ గ్రూప్ లకు ప్రజాప్రభుత్వం లో మహిళలకు పెద్దపీట మహిళా సంఘశీ బిల్డింగ్ శాంక్షన్ కాగా ప్రైవేట్ వారి దగ్గర నుండి స్థలం సేకరించిన బశీజర్ పల్లి గ్రామ సర్పంచ్ రమేష్ రాథోడ్ , పాలకవర్గం మహిళా సంఘ వివోల గ్రూప్ లు చందమామ వెలుగులక్ష్మి గ్రూప్ లు ఈయొక్క బిల్డింగ్ శాంక్షన్ చేసిన గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి కి మార్కెట్ చైర్మన్ హరీష్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహాన్ కి నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎర్ర సుజాత -రాజు ఉప్ప స్వామి,రాజు, మహేశ్వరి జనగాం వెంకటేశ్వర్లు,సాంబరాజు, చిట్టిబాబు,వెంకన్న, బ్రహ్మాచారి, ముఖ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# రైతులు అధైర్య పడొద్దు

- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.
- మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్లో మక్కల కొనుగోలు వేగవంతంగా నడుస్తోంది.మార్కెట్ లో జరుగుతున్న కాంటల జరిగే విధానాన్ని పర్యవేక్షణ చేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండలం లో రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేస్తోందని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకు వచ్చిన మక్కల కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని రైతులు అధైర్య పడోద్దని ఆయన అన్నారుఈ సీజన్ లో ఇప్పటి బార్ధన్ బస్తాలు రైతులకు ఇచ్చి ఉన్నారని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారులారీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అధికారుల తో సమీక్ష నిర్వహిస్తున్నారని ప్రతి పక్ష నాయకుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని వారు అన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి రైతులు 10 ఏళ్ళు మోసపోయారని ఇంకా నమ్మే పరిస్థితి లో మండల రైతులు లేరని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బంజర్పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్, మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి రత్నం, భూక్యా చిట్టి బాబు రైతులు హమాలీలీలు దాదువాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది?... ఎస్. రాజా ఎక్కడ?

- కలెక్టర్లు మారారు. రాజా తీరు మారలే.!
- రామన్నపేటలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు


తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
తెలుగు దినపత్రిక
గురుకుల పాఠశాలను సందర్శించిన యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్
తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13: రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్, (స్థానిక సంస్థలు) సందర్శించి జనంపల్లి లో రెసిడెన్షియల్ కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది, విద్యార్థిని లతో, నీటి సరఫరా, పరిశుభ్ర త గురించి మాట్లాడటం జరిగింది, తరగతి లో విద్యార్థుల ను ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పరిశీలన చేసి లబ్దిదారులకు త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు, మల్టీ పర్పస్ వర్కర్స్ తో , జీతాలు వచ్చాయా అని , శానిటేషన్ మంచిగా చేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు
www.tholiaksharam.com
14 Aug 2025 - Page 7





తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22: రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ను అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. హాస్టల్లోని అన్ని మరమ్మత్తులను గుర్తించాలని. దానికి సంబంధించిన పూర్తి నివేదికను హాస్టల్ వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనంపల్లి బాలికల రెసిడెన్షియల్ కళాశాల సందర్శించి ప్రిన్సిపల్ హాజరు కాకపోవడం పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఎంపీడీవో ఏ. రాములు ,ఎంపీవో ,ఏపీఎం జానీ లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వేసవిలో మంచినీటి సరఫరా గురించి,ఇందిరమ్మ ఇండ్ల వివరాలు, ఉపాధి హామీ పథకం పేమెంట్ ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన లావడియ వాగ్య నాయక్ తండా సర్పంచ్ భూక్యా బాజు మిట్టు.

- బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్





తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లావడియ వాగ్య నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భూక్య బాజు– మిట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాజుమిట్టు మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు దాహార్తిని తీరుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ భీమన్న లావిడియా జవహర్లాల్ రిటైర్డ్ ఆర్టీవో లావుడియా హట్టి శంకర్ రిటైర్డ్ ఎంఈఓ రామ్ శంకర్ బాదావత్ రాము , బానోతు వీరన్న (చిన్న ) వార్డ్ సభ్యులు చిట్టి రీనా మమత రాకేష్ సామ్య విజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్, పూస బాలానర్సింహా



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22:రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్లం కాటం అనారోగ్యంతో మృతి చెందగా ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పూస బాలనరసింహ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రూ. 5,000 (ఐదు వేల రూపాయలు)ఆర్థిక సహాయం అందజేషి మనోధైర్యం కల్పించినమాజీ సర్పంచ్ పూస బాలానర్సింహా , జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంది బాలరాజు , సింగనబోయిన బాలరాజు రాధారపు మహేష్ , కంబాలపెల్లి సత్తయ్య కప్పల రాజు , నల్ల ఎలేష్ మార్కెట్ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం గారు నాగు ఆంజనేయులు గర్దాస్ సురేష్, పబ్బు రమేష్ మల్లం మల్లయ్య పంది శ్రీను పంగ స్వామి కొండారి వెంకటేష్ వంగల అరవిందు కప్పల బాలకృష్ణ, రుద్రాల విక్కీ, కేస సాయి కేస సందీప్, తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎంపీ యుబిఎస్ విద్యార్థులతో సహపంక్తి భోజనంలో పాల్గొన్న బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామం లోని ఎంపీ యుపిఎస్ పాఠశాలను సర్పంచ్ రమేష్ రాథోడ్ , కార్యదర్శి రాజశేఖర్ లు సందర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాలలో అనుసరిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిరుపేద కుటుంబ విద్యార్థులకు ఒక వరం లాగ, మంచి సన్న బియ్యం ఎంతో రుచికరంగా వంటలు చేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్ద వంగరలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం

**ప్రధాని మోదీపై ఖర్గే అనుచిత వ్యాఖ్యలు:**

తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 22: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా, బుధవారం పెద్ద వంగర మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెన్నై వేదికగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'ఉగ్రవాది'గా అభివర్ణించడంపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. అలాగే దేశం కోసం రోజుకు 18 గంటలు శ్రమిస్తూ, తన జీవితాన్ని భారతావనికే అంకితం చేసిన 'విశ్వగురువు' మోదీని ఉగ్రవాది అనడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు



పరాకాష్ట అని భాస్కరాచారి విమర్శించారు. సమానత్వం, న్యాయంపై బిజెపికి నమ్మకం లేదని ఖర్గే చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. అదేవిధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిని గౌరవించలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని ధ్వజమెత్తారు.ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు. దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచుతున్న నాయకుడిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం వారి అసహనాన్ని సూచిస్తోంది. ఖర్గే తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని బిజెపి మండల అధ్యక్షుడు భాస్కరాచారి అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు జలగం ఆనంద్,మండల కార్యదర్శి శ్యామ్, సీనియర్ నాయకులు మెరుగు సందీప్ గౌడ్,BJYM మండల అధ్యక్షుడు రాపోలు అన్వేష్,పార్టీ కార్యకర్తలు రాజు, రాకేష్ పాల్గొన్నారు.

# హలో ఉద్యమకారుడా మేలుకో..: జోగు అంజన్న

తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 22: తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతూ ఉద్యమకారులను గుర్తించడానికి సబ్ కమిటీని ఏర్పాటు చేసే విధానంలో కసరత్తు చేస్తూ నట్టుగా వార్తలు వస్తున్నందున ఎందరో ఉద్యమకారులకు ఆశలు చిగురుస్తున్నట్లు తెలంగాణ పోరాటంలో తొలి దశ మలిదశ ఉద్యమంలో పోరాడి తూటాలకు రబ్బరు బుల్లెట్లకు భాష వాయువులకు టిఆర్ గ్యాస్ లాఠీ దెబ్బలకు భయపడకుండా జైలు జీవితాన్ని అనుభవించి తమపై కేసులు వేసుకొని తమ ప్రాణాలను అర్పించిన తెలంగాణ అమరవీరుల కు ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని గత తొమ్మిది సంవత్సరాల క్రితం నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిసిన




బృందానికి ఉద్యమకారులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఉద్యమకారుల కుటుంబాలను గతంలో మరియు ఇప్పటివరకు అన్యాయం జరిగిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకు నీ ఎందరో ఉద్యమకారులు తమ ఆస్తులను కోల్పోయి జైలు జీవితాన్ని గడిపి ప్రస్తుతం జీవితాలను బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న వారిని విప్లవాల పురిటి గడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తూ ఎందరో విద్యార్థి ఉద్యమకారులు ఉద్యమానికి సారథ్యం వహించి నిరుద్యోగులుగా మిగిలిన మరుగున పడిపోయిన తమ జీవితాలను గుర్తించి మరెందరో ఉద్యమ నాయకులు ఈ ఉద్యమానికి సారథ్యం వహించి సబ్బండ జాతిని ఏకం చేసిన ఉద్యమ నాయకులను గుర్తించే సత్కరించి ఈ ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిధంగా ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచి నట్లుగా ఉద్యమకారులను గుర్తించాలి.

# కీర్తిశేషులు పొట్టి సత్తయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

**బీసీ సేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...ప్రముఖుల ప్రశంసలు**

తొలి అక్షరం/జిల్లేడు చౌదర్ గూడా, ఏప్రిల్ 22: జిల్లేడు చౌదర్ గూడా మండల కేంద్రంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ బీసీ సేన ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో, వారి తండ్రి కీర్తిశేషులు పొట్టి సత్తయ్య గారి జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టడం విశేషం.మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు వేసవి కాలంలో ఎంతో ఉపశమనం కలిగించేలా తీర్చిదిద్దబడింది. కార్యక్రమానికి పంచాయతీరాజ్ సీఈఓ, డిప్యూటీ ఎమ్మార్వో, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తదితర అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.విశిష్ట అతిథులుగా జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వరప్రసాద్ పాల్గొని




కార్యక్రమాన్ని మరింత ఘనత చేకూర్చారు. ఈ సందర్భంగా బర్క కృష్ణ అభినందించి... కీర్తిశేషులు పొట్టి సత్తయ్య గారి సతీమణి అమృతమ్మ గారిని శాలువాతో సన్మానించి, బీసీ సేన ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ సీఈఓ మాట్లాడుతూ... ప్రజల దాహాన్ని తీర్చే లక్ష్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన అని ప్రశంసించారు.అలాగే దీనిని శుభ్రంగా, అందంగా నిర్వహించడం కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ...భవిష్యత్తులో మరిన్ని సేవా



కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.డిప్యూటీ ఎమ్మార్వో, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ గారు కూడా బీసీ సేన సభ్యులను అభినందిస్తూ...సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా జయ శ్రీకాంత్ మాట్లాడుతూ...తమ తండ్రి జ్ఞాపకార్థంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన కోర్ కమిటీ సభ్యులు చిన్న బాలరాజ్, మండల ఉపాధ్యక్షుడు అమృతం దామోదర్, ప్రధాన కార్యదర్శి కే. సంధ్య వెంకటేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్, ఇలిటం రమేష్, సునీత, సరళ, లక్ష్మి, సాగర్, బాలామణి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకోండి

**తెలంగాణగిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్ డిమాండ్**

**కార్మికుడికి చట్టపరంగా రావాల్సిన సౌకర్యాలు కల్పించాలి. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్**

తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22: ఫిబ్రవరి 8వ తేదీన ఫరూక్ నగర్ మండలంలోని వెలుజర్ల గ్రామంలో ఫరూక్ నగర్ మండల ఏఈ షణ్ముఖ్ రెడ్డి మరియు కాంట్రాక్టు బబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కరెంటు వైర్ల క్రింద చెట్లు నరికే పనిలో వెళ్లిన రాత్లావత్ లక్ష్మణ్ వయసు 45 నివాసం హైదరాబాద్ నందనవనం రోజు కూలి నిమిత్తం షాద్ నగర్ పట్టణానికి వలస రావడం జరిగింది. వెల్జెర్లలో ట్రీ కటింగ్ సందర్భంగా ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలతో ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు . ఇప్పటికే తను మతిస్థిమితం కోల్పోయి ఎవరికీ గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నాడు. వెంటనే అతని కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుల పక్షన ప్రజా సంఘాల నాయకులు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సీఐటీయూ








జిల్లా ఉపాధ్యక్షులు రాజు ఈరోజు షాద్ నగర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏడి కార్యాలయం ముందు బాధితుల పక్షం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్ల నరికివేత సందర్భంగా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా కార్మికులతో పని చేయించడం సరైనది కాదు ఈ సందర్భంగా అన్ని జాగ్రత్తలు పాటించాలి సేఫ్టీ పరికరాలు వాళ్ళకి ఇవ్వాలి ఏమీ ఇవ్వకుండా వారితో పనిచేస్తున్న కాంట్రాక్టర్ బాబుల్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్ట్ బాబుల్ రెడ్డి కేసు నమోదు చేసి శిక్షించాలని ,కాంట్రాక్టు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .వెంటనే రాష్ట్ర ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని లేనిచో సీఎండీ కార్యాలయం ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులు మరి నాయకులు రూప్ సింగ్ మంగుతా నాయక్ హనుమంతు బాలరాజు లక్ష్మణ్ లోకేష్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారినిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సోంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన లకావత్ సునీత -సంతోష్ ల కుమార్తె జయశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకకి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, సరస్వతి ఐరన్ షాప్ ప్రోప్రైటర్ మల్లారెడ్డి, గాయత్రి దంత వైద్య శాల డాక్టర్ కొమ్ము శ్రావణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక లక్ష్మి దశదిన కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన పుట్టపాక యాదగిరి తల్లి అయినా పుట్టపాక లక్ష్మి ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలువేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు,వజ్రాల శేఖర్ రెడ్డి,మూసినా శ్రీనివాస్,రావుల భాస్కర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బేడద నివారణకుకు చర్యలు చేపట్టిస్తున్న నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో వివిధ వీధులలో కోతుల బేడద విపరీతంగా పెరిగిపోయింది. అందుకు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ చింపాంజీ డ్రెస్స్ లు కొనుగోలు చేయించి కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టించినరు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్,వార్డ్ సభ్యులు మెరుగు విజయ్,జెండా రవి గ్రామస్తులు సిబ్బందిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ ఎంపీపీ రమేష్ రాజ్



**తొలి అక్షరం/వలిగొండ ఏప్రిల్ 22:** స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ తన సోదరుడు నూతి కుమారస్వామి తనయుడు అరవింద్ వివాహం ఈనెల 29న చౌటుప్పల్ ఎస్ ఏం రెడ్డి గార్డెన్స్ లో జరగనుండగా ఆ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యేను హైదరాబాదులోని ఆయన నివాసంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ఇందిర దంపతులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులను కలిసిన న్యాయవాది ఉప్పలపాటి ప్రతాప్

**తొలి అక్షరం/ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ కోర్టుకు నూతన ఎపిపిగా నియమితుడైన న్యాయవాది ఉప్పలపాటి ప్రతాప్, న్యాయవాదుల బృందం బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించడం జరిగింది.



## జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో గ్రామీణ నాగారం విద్యార్థి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం విద్యార్థి జాతీయ స్థాయిలో మెరుపుపల్లె నుంచి పట్టుదలతో ముందుకు సాగితే జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటుకోవచ్చని నాగారం గ్రామానికి చెందిన కూరపాటి హర్షవర్ధన్ నిరూపించాడు. జేఈఈ మెయిన్స్-2026 ఫలితాల్లో 99.87 పర్సంటైల్ సాధించి ఓబీసీ విభాగంలో దేశవ్యాప్తంగా 397వ ర్యాంక్ సాధించడం ద్వారా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.సాధారణ కుటుంబ వాతావరణంలో పెరిగినా, లక్ష్యసాధనలో మాత్రం అసాధారణ పట్టుదల కనబరిచిన హర్షవర్ధన్ చిన్ననాటి నుంచే చదువుపై మక్కువ పెంచుకున్నాడు. క్రమశిక్షణ, నిరంతర శ్రమనే ఆయుధాలుగా చేసుకుని సంవత్సరాల పాటు కృషి చేసిన ఫలితమే ఈ విజయమని అతని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో అగ్రశ్రేణి ఫలితం సాధించడం విశేషం. గ్రామీణ ప్రాంతం నుంచి ఇంతటి ర్యాంక్ సాధించడం యువతకు ప్రేరణగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.హర్షవర్ధన్ విజయంపై గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు, పరిచయస్తులు అభినందనలు తెలియజేస్తూ అతని భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ ఇదే జోష్ కొనసాగించి ఐఐటీలో సీటు సాధించాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యన్ని అందించిన అలంకానిపేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంఖానిపేట గ్రామానికి చెందిన క్రీ. శే.మంగిశెట్టి యాకయ్య గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పదవ రోజు కార్యక్రామానికి గాను తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యన్ని అందించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, నెక్కొండ మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం,మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము దయాకర్, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ చీకటి సుమన్, సీనియర్ నాయకులు ఎడ్ల సారంగం, నీలం రవి, మంగిశెట్టి ఐలయ్య, వెంకన్న కుమారస్వామి, రవి, రాంపెల్లి వెంకటయ్య, కర్పూరపు యాకయ్య,గిరి, చీకటి ఐలయ్య,చీకటి కొమ్మలు, వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోదీని విమర్శిస్తే సహించం: షాద్‌నగర్ బీజేపీ నేతలు

- ఖర్గే వ్యాఖ్యలపై షాద్‌నగర్ బీజేపీ నేతల గర్జన
- షాద్‌నగర్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22:** భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా షాద్‌నగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు బుధవారం పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ చారి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ చౌరస్తాలో బిజెపి నాయకులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ.. అహర్నిశలు దేశ సేవలో నిమగ్నమైన ప్రధానిపై ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజలు ఇలాంటి మాటలను ఎన్నటికీ సహించరని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అదేవిధంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ గుప్త మాట్లాడుతూ.. దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశద్రోహానికి సమానమని విమర్శించారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు తావుండకూడదని, అభివృద్ధి అంశాలపై చర్చకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, కౌన్సిలర్ ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, మల్చల మురళి, మంగ విజయ్, క్యామ మహేష్, అందేల్ సందీప్, బాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కాసోజు శివ మరియు ఇతర బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు కార్మిక సంక్షేమం సంఘం సంఘీభావం

- కమిటీలతో కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలి
- పినపాక ప్రభాకర్ రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22:** ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ తీరా సమ్మె కు వెళ్తాం అనే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ పేరుతో ఇంకా సమస్యను తీవ్రతరం చేస్తుందని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత ప్రభుత్వంలోనే కేబినెట్ ఆమోదం తెలిపి, జీవో, గెజిట్ ఇచ్చారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందే అమలు చేయమని ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారు అని, రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలు అమలు చేయలేకపోయిందనే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రూ.3000 కోట్లు ప్రభుత్వం బకాయిలు పడింది అని, దీంతో ఆర్టీసీ ఉద్యోగులకు డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా నష్టం చేస్తున్నారని ఆరోపించారు.కార్మికులతో చర్చలు చేసి వారి న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చి, తక్షణమే మహాలక్ష్మి బకాయిలు చెల్లించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామం లో బొడ్డు మొగిలి -సునీత దంపతుల పుత్రిక లకు హరిక, హర్షిత, ల శారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల చౌహాన్, సుబ్బారావు డిసిసి ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, రావుల తిరుపతి రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కొమ్మారెడ్డిరవీందర్ రెడ్డి, చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ బానోతు అనిత -బద్రు నాయక్, చెరువు ముందరి తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్, చింతల వేణుగోపాల్, గంగాపురి చంద్రమౌళి, కొయ్యద రాజు,బొడ్డుపెల్లి యాకయ్య, జంపాల వెంకన్న, కొయ్యడ ఐలయ్య, తొగారు వెంకటేశ్, హరిలాల్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## గంగాధరపల్లిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవగాహన సదస్సు

- ఆకర్షణీయ వడ్డీ రేట్లు... రీ-కేవైసీ తప్పనిసరి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22:** ఫరూక్ నగర్ పరిధిలోని గంగాధరపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సేవలపై గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఖాతాదారులు రీ-కేవైసీ పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.ఖాతాలు యాక్టివ్‌గా కొనసాగాలంటే నిర్ణీత కాలవ్యవధిలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటోలను సమర్పించి రీ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ అందిస్తున్న నూతన డిపాజిట్ పథకాలపై కూడా వివరించారు.'టీజీబీ సహస్ర' పథకం కింద 1000 రోజుల డిపాజిట్లపై 8 శాతం వడ్డీ అందిస్తుండగా, 444 రోజుల ప్రత్యేక పథకంపై 7.90 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ లాభం పొందాలనుకునే వారికి ఇవి ఉపయోగకరమని పేర్కొన్నారు.రైతులకు తక్కువ వడ్డీతో పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ బీమా పథకాలపై కూడా అవగాహన కల్పించారు. గ్రామస్థులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పి. హరీష్, సీనియర్ మేనేజర్ మహ్మద్ షాలి, అకౌంటెంట్ భవాని, ఫీల్డ్ ఆఫీసర్ సత్యం, గ్రామ సర్పంచ్ బోయ శ్రీను, గ్రామ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వలిగొండలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ చీఫ్ దిష్టిబొమ్మ దగ్ధం



**తొలి అక్షరం/వలిగొండ ఏప్రిల్ 22:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం..కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఉగ్రవాదితో పోల్చడం హేయమైన చర్యని బిజెపి మండలాధ్యక్షుడు సుదర్శన్ గారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తరచుగా ఏమి చేయాలో తోచని స్థితిలో మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చిన విధంగా భారత ప్రధానిని పట్టుకొని ఉగ్రవాదుతో పోల్చడం దుర్మార్గమని , రాబోయే రోజుల్లో ఇలాంటి వాక్యాలు నా పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ ని ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎండగడతావని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, రాములు, తానేష, నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మచ్చగిరి, రావుల పద్మా రెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, గంగాధరీ దయాకర్, మండల నాయకులు మచ్చ గిరి, మహేష్, బుంగమట్ల మహేష్, ఆమనగంటి శివ,ఆవుల శీను, వార్డ్ మెంబర్లు చారి, ఉపేందర్, రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, మైసొల్ల నరసింహ, వేణు రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిలాంటి బడికి యువనేత సాయం..

**పాఠశాలకు మైక్ సెట్ అందించిన యువ నాయకుడు కేకే కృష్ణ..**

**కొందుర్గు మండలం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో అందజేత..**

**కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ, విద్యార్థి బృందం**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22:** నిరుపేద విద్యార్థులు, చిన్నారులు చదువుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే గుడి లాంటి బడికి మైక్ సెట్ అందించి మరోసారి తన ఔదార్యం చాటారు యువ నాయకుడు కేకే కృష్ణ. కొందుర్గు మండల కేంద్రంలోని ఎంపీ యు పి ఎస్ పాఠశాలకు ఈ మైక్ సెట్ ను బుధవారం అందజేశారు. మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి కావలసిన వనరులు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను, మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, చిన్న నరసింహులు, మాజీ ఎంపిటిసి మాణయ్య, నరేందర్, హెచ్ఎం వెంకట్ రెడ్డి, స్కూల్ చైర్మన్ అనిత, కార్యదర్శి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

● హామీలను అమలు చేయాలి....జేఏసీ నాయకుల డిమాండ్





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 22:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె తో షాద్ నగర్ డిపోలో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గతంలో పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. **డిపో నుంచి బస్సులు బయటకు పంపేయత్నం** డిపోలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ డ్రైవర్ల ద్వారా పోలీసుల బందోబస్తు మధ్య పంపే ప్రయత్నం చేశారు. బయటికి వెళ్తున్న బస్సులను ఆర్టీసీ ఉద్యోగులు అడ్డగించారు. బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# హామీలు నెరవేర్చే వరకు..చక్రం తిరగనివ్వం

- పసుపులేటి నిర్మల ఆర్టీసీ జేఏసీ నాయకురాలు
- రేవంత్ సర్కార్‌కు ఆర్టీసీ సెగ
- తొర్రూరు బస్టాండ్‌లో హోరెత్తిన నిరసన

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్22:** హామీలు నెరవేర్చే వరకు బస్సు చక్రం తిరగనివ్వం అని పసుపులేటి నిర్మల ఆర్టీసీ జేఏసీ నాయకురాలు ప్రభుత్వని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ సమ్మెలో భాగంగా తొర్రూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారంటూ కార్మికులు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతం లో చేసిన వాగ్దానాలను గుర్తు చేస్తూ కార్మికులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. బుధవారం ఉదయం నుంచే తొర్రూరు బస్టాండ్ ఆవరణ కార్మికులతో కిక్కిరిసిపోయింది. బస్సులు డిపోలకే పరిమితం కాగా, కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. మా ఓట్లతో గద్దెనెక్కి.. మమ్మల్ని విస్మరిస్తారా? అంటూ ప్లకార్డులతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పసుపులేటి నిర్మల ఆర్టీసీ జేఏసీ నాయకురాలు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గట్టిగా చెప్పారని కానీ అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేయాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. కేవలం విలీనం మాత్రమే కాకుండా, పెండింగ్‌లో ఉన్న 32 డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మెను ఉధృతం చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలనీ 2021, 2025 వేతన సవరణ (పిఆర్సి) బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వని కోరారు. సమ్మె ప్రభావంతో తొర్రూరు నుంచి వెళ్లే దూరప్రాంత సర్వీసులన్నీ నిలిచిపోయాయి. బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులు వాహనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి చర్చలకు పిలవకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని జేఎసి నాయకులు హెచ్చరించారు. కార్మికులు చేసిన నినాదాలతో తొర్రూరు ప్రాంతం దద్దరిల్లింది. మరి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో వనజ,శ్రీలత,పద్మ,వెంకన్న,హెచ్. యాకయ్య,ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం లాంటిది: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్




**తొలిఅక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 22:** కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి పేరిట కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్య ఖర్చులు భారం కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట అందించే సీఎంఆర్ఎఫ్ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కానుకగా అందించే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కు లు మండలంలోని లబ్ధిదారు లు కొమ్ము రేణుక మంజుల అనిత చెక్కులను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు సర్పంచ్ పెద్దమా మూల యాకయ్య మండల అధ్యక్షులు జీనుకల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి దస రోజు రాజశేఖర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గూగు లోతు బాబురావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మహబూబా ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, సోషల్ మీడియా అధ్యక్షులు చిర్ర సతీష్ బొబ్బ సోమిరెడ్డి లోక్యతండ సర్పంచ్ రాజేందర్ నాయక్ ఉప సర్పంచ్ కాస యాకన్నా కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీను, అమీర్ పాషా,దోమల యాదగిరి వెంకన్న రఘు ఓరుగంటి , శ్రీకాంత్ వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం: ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 22:** నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామంలో సీతారామ, బొడ్రాయి ప్రతిష్టపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆయన మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు. ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరు. అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చల్ల మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల సరిత– శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, గడ్డి రామ్ రెడ్డి , మోహన్ రెడ్డి, కాల్సని సత్తిరెడ్డి,శ్రీకాంత్ నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

**స్పష్టమైన ప్రతిపాదనతో రావాలని ఇరాన్‌కు సూచన**

**ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడించిన అధ్యక్షుడు**

**వాషింగ్టన్,ఏప్రిల్22:** ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుందనగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు. అయితే, సీజ్గ÷ర్ కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లుగా ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే ఈ దాడిని నిలిపివేసి, సీజ్గ÷ర్ పొడిగించాం అని తెలిపారు. బ్లాకేడ్ కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధ చర్యే అని సమానమని అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా టస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా అతిగా డిమాండ్లు చేస్తుందని.. అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని అభిప్రాయపడుతున్నట్లుగా పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా ఒక హెచ్చరిక జారీ చేసింది. ఈ కాల్పుల విరమణ అనేది 'అపరిమిత కాలం' కోసం కాదని, ఇరాన్ తన బాధ్యతలను నెరవేర్చడానికి ఒక నిర్దిష్ట సమయం మాత్రమే కేటాయించామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ అంశం గురించి సదరు అధికారి 'యాక్సియోస్' పత్రికతో మాట్లాడుతూ, ఇరాన్ నిబంధనలను పాటించకపోతే ప్రస్తుతం ఉన్న కాల్పుల విరమణను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరాన్‌కు ఒక అవకాశం ఇచ్చామని, అయితే దీనిని ఆ దేశం బలహీనతగా భావించకూడదన్నారు. అణ్వాయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలకు మద్దతు లేదా ఇతర దౌత్యపరమైన అంశాలపై ఇరాన్ నుంచి ఆశించిన మార్పులు రాకపోతే తదుపరి చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతను అరికట్టడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, ఇరాన్ తన ప్రాక్సీ గ్రూపుల ద్వారా లేదా నేరుగా వివాదాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని అమెరికా పదేపదే చెబుతోంది.



# సీజ్‌ఫైర్ పొడిగిస్తూ ప్రకటన



**జెడి వాన్స్ ఇస్లామాబాద్ పర్యటన రద్దు**

**వాషింగ్టన్,ఏప్రిల్22:** ఇరాన్‌తో సీజ్‌ఫైర్‌ను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో జరగాల్సిన శాంతి చర్చలు రద్దు అయ్యాయి. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా తన పాక్ పర్యటన రద్దు చేసుకున్నట్లు వైట్‌హౌజ్ ధ్రువీకరించింది. ఈనెలలో రెండోసారి జేడీ వాన్స్ పాక్‌లో పర్యటించాల్సి ఉంది. ఇరానీ ప్రతినిధులతో ఓ డీల్ కుదుర్చుకునేందుకు ఆ ట్రిప్ జరగాల్సి ఉంది. కానీ కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో వాన్స్ జర్నీ నిలిపివేశారు. అయితే ఒకవేళ వ్యక్తిగత సమావేశాలు ఏమైనా ఉంటే దానిపై ప్రకటన చేస్తామని వైట్‌హౌజ్ అధికారులు చెప్పారు. ఇరాన్‌తో సీజ్గ÷ర్‌ను నిరవధికంగా పొడిగించడం పట్ల ట్రంప్‌కు థ్యాంక్స్ చెప్పారు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్. మా రిక్వెస్ట్‌ను ఆమోదించి సీజ్గ÷ర్ ప్రకటించడం సంతోషకరమని, దీని వల్ల దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతుంటాయని అన్నారు. పాకిస్థాన్‌పై విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రదర్శించారని, ఇరాన్‌తో సమస్యను పరిష్కరించేందుకు దౌత్యపరంగా తమ ప్రయత్నాన్ని వీడబోమన్నారు. ఇరు దేశాలు సీజ్గ÷ర్‌ను కొనసాగిస్తూ సమగ్రమైన శాంతి ఒప్పందాన్ని కుదుర్చు కుంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ కూడా ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇది కీలకమైన అడుగు అని, దీని ద్వార దౌత్యం నిర్వహించేందుకు మార్గం సులువు అవుతుందని, అమెరికా–ఇరాన్ మధ్య విశ్వాసం పెరుగుతుందని సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫానే డుజారిక్ తెలిపారు. సీజ్గ÷ర్‌ను ఉల్లంఘించకుండా, నిర్మాణాత్మకంగా చర్చలు నిర్వహించాలన్నారు. శాంతి చర్చల అంశంలో పాక్ ఇచ్చిన మద్దతును ఆయన ప్రశంసించారు.

# మెగాస్టార్‌కు పెళ్లి పత్రిక అందజేసిన సాయి శ్రీనివాస్



టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. గత కొంతకాలంగా ఆయన పెళ్లిపై వస్తున్న వార్తలకు తెరదించుతూ, వివాహ వేడుకలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పెళ్లి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందజేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు.ఇవాళ సాయి శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి నివాసానికి వెళ్లారు. తమ కుటుంబ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని మెగాస్టార్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి కాబోయే వరుడు సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అభిమానులు, నెటిజన్లు `#SreenivasaKavyanam` అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త జంటకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ వివాహ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బెల్లంకొండ సురేశ్ భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లికి టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారని సమాచారం.

# టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్... బాలకృష్ణ-కొరటాల శివ చిత్రం!





నందమూరి బాలకృష్ణ తన జోరును కొనసాగిస్తున్నారు. వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆయన, తన తదుపరి చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న బాలకృష్ణ, ఆ తర్వాత సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కొరటాల శివతో పనిచేయబోతున్నారు. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

సినీ వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం బాలకృష్ణ తదుపరి చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో ఖరారైంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల వంటి యువ దర్శకుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ, కొరటాల శివ వినిపించిన కథాంశానికి బాలయ్య పూర్తిస్థాయిలో కనెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.'అఖండ'తో మొదలుపెట్టి 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలయ్య, అరవై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. మరోవైపు కొరటాల శివ తనదైన ప్రత్యేక శైలితో ఇండస్ట్రీలో నిలిచారు. 'మిర్చి', 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్లతో కమర్షియల్ హంగులతో పాటు బలమైన సందేశాన్ని ఇవ్వడంలో ఆయన దిట్ట. 'ఆచార్య'తో కాస్త తడబడ్డా, 'దేవర' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసి తన సత్తాను మరోసారి నిరూపించుకున్నారు.

మాస్ పల్స్ తెలిసిన బాలకృష్ణ ఇమేజ్‌కి, హీరోను పవర్‌ఫుల్‌గా చూపిస్తూనే కథలో సందేశాన్ని మిళితం చేసే కొరటాల మార్క్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ కాంబినేషన్‌పై ట్రేడ్ వర్గాల్లో సైతం భారీ అంచనాలు నెలకొన్నాయి. పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో బాలకృష్ణను కొరటాల ఎలా ప్రెజెంట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

# దర్శక నిర్మాత త్రిపురనేని చిట్టిబాబు కన్నుమూత



ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు, రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు (71) కన్నుమూశారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, మంగళవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు.

కృష్ణా జిల్లా కాజా గ్రామానికి చెందిన చిట్టిబాబు అసలు పేరు వరప్రసాద్. ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత అయిన త్రిపురనేని మహారథి వారసత్వంగా సినీ రంగంలోకి ప్రవేశించారు. తొలినాళ్లలో ఆత్రేయ, అప్పలాచార్య వంటి దిగ్గజాల వద్ద రచనా విభాగంలో సహాయకుడిగా పనిచేశారు. ఆ తర్వాత 'సంతానం' సినిమాతో దర్శకుడిగా మారారు.చిట్టిబాబు తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 12 చిత్రాలకు దర్శకత్వం వహించగా, 49 సినిమాలకు కో-డైరెక్టర్‌గా వ్యవహరించారు. అంతేగాక సుమారు 30కి పైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగానూ పలు చిత్రాలను నిర్మించారు.

దివంగత నటి సౌందర్యను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసింది చిట్టిబాబే కావడం విశేషం. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త గృహంలోకి బన్నీ?

## జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.



## చిరుతో బాబీ సినిమా

# నెగెటివ్ రోల్‌లో డింపుల్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.